01ATP19F_01ATP19F.qxd 19-01-2025 PM 10:23 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 20 జనవరి 2025 పేజీలు : 04

సామాజిక రుగ్మతలను పారద్రోలిన యోగివేమన

- విశ్వకవిగా పేరు ప్రఖ్యాతలు గడించిన యోగివేమన - పలువురు వక్తలు వెల్లడి

కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు, ఆశ్రయ క్రిష్ణారెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 19, ప్రభాతవార్త బ్యూరో

సమాజంలో సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి తన పద్యాలతో ఎంతో కృషిచేసి విశ్వకవిగా యోగివేమన ప్రజల్లో అభి మానాన్ని చూరగొన్నారని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. కొండవీటి రాజులలో చివరి వాడైన వేమారెడ్డి పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో పద్యాలు, గీతాలు ఆలపించి విశ్వకవిగా, యోగి వేమనగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు అని వెల్లడించారు. విశ్వకవి యోగివేమన జయంతి కార్యక్రమాన్ని అనంతపురం,యోగి వేమన రెడ్డి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరం లోని ఆర్ట్స్ కళాశాల కూడలి వద్ద గల యోగి వేమన కాంస్యవిగ్రహమునకు పూజలు నిర్వహించి పూలమాలలు వేసి, ఆనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు లాయర్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న రుగ్మతలను పోగొట్టడానికి తన పద్యాలతో ప్రజలను చైతన్యవంతులను చేశారన్నారు. భారతదేశ తొలి సంఘసంస్కర్తగా కీర్తి గావించిన యోగివేమన జయంతిని ప్రతి సంవత్సరం యోగివేమనరెడ్డి సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకున్నామన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎంఎస్ మాజీ అధ్యక్షులు తోపుదుర్తి ఆత్మ రామిరెడ్డి, అనంతపురం నగరం మున్సిపల్ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, అనంతచంద్రారెడ్డి, బిఎస్ఎన్ఎల్ రాజశేఖర్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రసన్నాయిపల్లి మహానందరెడ్డి, బయపరెడ్డి, ముత్యాలరెడ్డి, శేషాద్రిరెడ్డి, కోశాధి కారి వడ్డపల్లి గోపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ లక్ష్మీ కాంత రెడ్డి, నరసింహారెడ్డి, రిషి త, రూట్స్ స్కూల్ గోపాల్ రెడ్డి, చంద్ర మోహన్‌రెడ్డి, ఎల్ఐసివెంకటేశ్వరరెడ్డి, అశ్వర్థరెడ్డి, రామకృష్ణా రెడ్డి, ఆశ్రయ అనాథాశ్రయం నిర్వాకులు కృ ష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా పలువురు వక్తలు తమ ప్రసంగాల్లో విశ్వ కవి వేమన గురించి మాట్లాడడంతో పాటు పలు రెడ్డి సంక్షేమ సంఘాలు చేస్తున్న పనులను, ఇబ్బందులను ప్రస్తావించారు. అనంతపురం జిల్లాలో వేరువేరు పేర్లతో రెడ్డిసంక్షేమ సంఘాలు ఎన్నో ఉన్నాయని, అన్ని ఒక్కతాటి పైకి వచ్చి రెడ్డి కళ్యాణ మండపాన్ని అనంత పురంలో నిర్మించుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందని అభిప్రాయ పడ్డారు. రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణానికి ఎందుకు పూనుకోరు?వివిధ కులాల వారికి ఆయా కులసంఘాలవారు కళ్యాణమండపాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించుకున్నారని, ఆయాకుల సంఘాల సమావేశాల్లో అన్ని పార్టీల రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారని వక్తలు గుర్తు చేశారు. అయితే రెడ్డిసంక్షేమసంఘాలు నిర్వహించే సమావేశాలకు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న రెడ్డి నాయకులు, ప్రజాప్రతినిధులు సరిగా పాల్గొనలేదని, పాల్గొంటే ఇతరకులాలఓట్లు పోతాయేమో అని బెంగ వారి కుందని, ఇతర కులాలను ద్వేషించకుండా మనసంక్షేమ సంఘాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.. అనంతపురం శివారులో రెడ్డి కళ్యాణ మండపం నిర్మించేందుకు ఎన్నో ఏళ్లుగా ప్రయత్నాలు చేసి ఐదు ఎకరాల స్థలం ప్రోగు చేశారని వివరించారు. ఈ ఏడాది అయినా అందులో రెడ్డి కళ్యాణ మండపం నిర్మించేందుకు సంఘ నాయకులు చొరవ చూపితే ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలు తిరిగి దాతల ద్వారా నిధులు సమీకరించేందుకు కృషి చేస్తామని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆశ్రయ అనాథ ఆశ్రయం నిర్వాకులు కృష్ణారెడ్డి దంపతులను యోగివేమన సేవా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు..

యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం భాగ్యంగా భావించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

యోగివేమన చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు , హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 19 ప్రభాతవార్త

శ్రీయోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, ఆయన మాటలు, పద్యాలు వింటూ పెరగడం భాగ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం జిల్లా పర్యాటకశాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాకవి, సంఘసంస్కర్త యోగివేమన జయంతి సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కడప యోగివేమన యూనివర్సిటీలో ర కొన్ని కార్యక్రమాలు చేయడం జరిగిందని తనవంతు బాధ్యతగా చేశానని అయితే ఇక్కడ వున్నటువంటి కవి, రచయిత ఏలూరు యంకన్న ప్రసంగం ద్వారా యోగివేమన గురించి ఇంకా చాలా విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. యోగివేమన చెప్పిన పద్యాల్లో నాలుగు వ్యాఖ్యాలుగా వుండి చివరన విశ్వదాభిరామ వినురవేమ అనుపదం వచ్చినట్లు వుంటాయన్నారు. యోగివేమన పద్యాలు ప్రజలకు చిరకాలం గుర్తిండిపోయేలా చేశారన్నారు. యోగివేమన వంటి కవుల ద్వారా వారు సులభమైన వాడుక భాషలో పల్లె పల్లెల్లో ఉపయోగపడే విధంగా విప్లవం తీసుకొచ్చారన్నారు. అలాంటి యోగివేమన మన రాష్ట్రంలో పుట్టడం, అనంతపురం జిల్లాలో ఆయన సమాధి కావడం గర్వకారణమన్నారు. 500 సంవత్సరాల పద్యాలు ఇప్పటికీ వాడుకలో వున్నాయని వీటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యత తమపై వుందని ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దాదాపు 500 పుస్తకాలు వున్నాయని, ఆ పుస్తకాల్లో పురాతన చరిత్ర, ఇతిహాసాలతో విషయాలు వున్నాయని, ఈ పుస్తకాలకు నెంబర్లు వేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఒక లైబ్రరీని తయారు చేసి వాటిలోని విషయాలను తెలుసుకుని మిగిలిన వారికి తెలియచేసి మన సంస్కృతి మన భాషను మన దేశాన్ని మన రాష్ట్రాన్ని మన ఊరిని బాగుపరిచే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ ఏ.మలోల, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఒ అలెగ్జాండర్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, సమాచారశాఖ పౌరసంబంధాలశాఖ అధికారి గురుస్వామిశెట్టి, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, మెజిస్టీరియల్ విభాగం సూపరింటెండెంట్ వసంతలత, భారత జాతీయ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ సంస్థ సభ్యులు, కవులు ఏలూరు యంకన్న, శ్రీనివాసరెడ్డి, మధురశ్రీ, కృష్ణమూర్తి, అప్పస్వామి, రామ్మోహన్‌రెడ్డి, రియాజుద్దీన్, కమ్మదూరు నబీరసూల్, నాగభూషణం, సూర్యనారాయణరెడ్డి, రషీద్, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రియాజుద్దీన్

పార్టీ బలోపేతంలో యువతదే కీలక పాత్ర

- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 19 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతంలోయువతదే కీలకపాత్ర అని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వె ంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సిపి అనుబంధ యువజన విభాగం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో బలమైన శక్తిగా యువజన విభాగం తయారు కావాలని సూచించారు. కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యువజన విభాగం ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలలో సోషియల్ మీడియాలో సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఇస్తామని పేర్కొన్నారు. వైసీపీ పాలనకు, కూటమి పాలనకు తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. యువజన విభాగంలోని ప్రతి ఒక్కరు నాయకత్వ లక్షణాలను మెరుగు పర్చుకోవాలని ప్రభుత్వంపై వైసీపీ చేసే పో రాటాల్లో యువతను సమీకరించి భాగస్వామ్యం చేయాలని సూచించారు. పార్టీలో ఏ ఒక్కరికి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మరోమారు వైసీపీని అధికారంలోకి తీసుకొచ్చి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు యువజన విభాగం ద్వారా కష్టపడి పని చేద్దామని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదామని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ, మండలాల్లోనూ యువజన విభాగ కమిటీలను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైసీపీలో యువతకు ప్రాధాన్యత లభిస్తుందని జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో యువజన విభాగం పటిష్టంగా పని చేద్దామని సూచించారు. కార్యక్రమంలో యువజన విభాగం నేతలు పాల్గొన్నారు.

మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడు ప్రజాకవి యోగివేమన - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి(కలెక్టరేట్), జనవరి 19, ప్రభాతవార్త

మానవుని హీన స్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేసిన మహనీయుడుప్రజా కవి యోగి వేమన అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. ఆదివారం ఉదయం యోగి వేమన జయంతిని పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత యోగి వేమన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పూల మాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ ఓ విజయ సారధి, జిల్లా టూరిజం ప్రతినిధి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు జాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా తీసుకెళ్లిన మహాకవి యోగి వేమన అని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను తన పద్య రూపంలో రచించి ప్రజా కవిగా గుర్తింపబడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా "విశ్వదాభిరామ వినురవేమ" అనే మాట వినని తెలుగువారు ఉండరని, ఒక్క వేమన పద్యం కూడా రాని తెలుగు వారు ఉండరని లోకోక్తి ఉందని తెలిపారు. వేమన కవి రచించిన పద్యాలకు ఉన్న ప్రజాదరణ మాటల్లో చెప్పలేమన్నారు. ప్రజాకవి వేమన పద్యాల తెలుగు సాహిత్యం 17 శతాబ్దంలో రచించబడినప్పటికిని నేటి సామాన్య ప్రజానీకం నోటి వెంట పద్యాలు పలకరించిన ఘనుడు మన యోగి వేమన కవి అని అభివర్ణించారు. తెలుగు గడ్డపై 1367 సంవత్సరం జనవరి 14 న గుంటూరు జిల్లా కొండవీడులో జన్మించి .శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం లోని కటారుపల్లిలో యోగివేమన జీవ సమాధి అయినట్లు తెలిపారు. యోగి వేమన జీవ సమాధి కాలము నుండి ప్రస్తుతం వరకు కూడా ఆ ప్రాంత ప్రజలు సమాధి వద్ద అఖండ జ్యోతిని వెలిగించడం జరుగుతున్నదని తెలిపారు. వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాలలో పద్యాలన్నీ ఆట వెలది చందంలోనే చెప్పాడు. వేమన పద్యాల సందేశాలను నేటి యువతతో పాటు భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు, కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ విభాగాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగి వేమన చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టి. ఎస్.చేతన్

జిల్లా నుండి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

- ఆర్డీటి ఆధ్వర్యంలో నిర్వహించిన 10కె రన్, 5కె వాక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

10కె రన్, 5కె వాక్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నుండి మరింత మంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ఫిట్నెస్ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ఆర్డీటి ఆధ్వర్యంలో నిర్వహించిన 10కె రన్, 5కె వాక్ కార్యక్రమాన్ని నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి పచ్చ, ఆరెంజ్ జెండాలు ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. అలాగే విదేశాల నుండి స్పెయిన్, అబ్రాడ్ నుండి వచ్చిన వారికి అనంతపురం జిల్లా తరుపున అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీటి, పోలీస్, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్‌కార్పోరేషన్ శాఖల వారు అందించిన సహాయ సహకారాలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్డీటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ మాట్లాడుతూ పదవ అల్ట్రా ఫెర్రర్ రన్నింగ్ వారమని పది సంవత్సరాల క్రితం ఒకరితో ప్రారంభమై ఈ రోజున ఇంత మంది రన్నర్స్ రావడం చాలా సంతోషంగా వుందన్నారు. అలాగే గతంలో స్పెనిష్ నుండి ఎక్కువ మంది రన్నర్స్ రావడం జరుగుతుండేదని ఇప్పుడు అనంతపురం జిల్లా నుండి చాలా మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం మిగతా 3 లో...

మందలించినా మారడే..!

- వాణిజ్య పన్నుల శాఖలో తీరుమారని అధికారి
- రోడ్డెక్కి ప్రయివేటు వసూళ్లకు పాల్పడుతున్న వైనం
- సెలవురోజు వాహనదారులతో వాగ్వాద వీడియో వైరల్

గుర్తింపుకార్డు చూపాలంటూ వాహనదారుడి వాగ్వాదం

తాడిపత్రి, జనవరి 19 ప్రభాతవార్త

ఉన్నతాధికారుల ఆదేశాలు లేకపోయినా తనకిష్టమొచ్చినప్పుడు, ఇష్టమైన రీతిలో ఇష్టమున్న చోటవాహనాలు తనిఖీ చేస్తూ జేబునింపుకుంటున్న ఓ వాణిజ్య పన్నుల శాఖ అధికారిని ఉన్నతాధికారులు పలుసార్లు మందలించినా మారడంలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన వాహనంలోనే ఉన్నతాధికారులు సూచించిన ప్రాంతంలోనే తనిఖీలు నిర్వహించాలనేది నిబంధన. కానీ ఈ నిబంధనలేవీ ఆయనకు పట్టవు. కార్యాలయ పనివేళలు ముగిసి చీకటి పడిన తర్వాత రోడ్డుమీదకు ఓ ప్రయివేటువాహనాన్ని తీసుకొని వచ్చి వసూళ్ల పర్వం కొనసాగిస్తుండటం ఆ శాఖ ప్రతిష్టను రోడ్డున పడేస్తోంది. విజయవాడ కమిషనరు ఆదేశాలమేరకే అనంతపురం సర్కిల్-2లోని డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఇటీవల భోగి పండుగరోజు సెలవు దినమైనప్పటికీ సదరు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ తన కొడుకుతో కలసి ఓ ప్రయివేటు వాహనంలో వచ్చి వాహనాలుతనిఖీ చేస్తూ వాహనదారులతో వాగ్వాదానికి దిగిన వీడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. తనకు కేటాయించిన వాహనంకాకుండా నంబరు లేని కొత్త కారులో వచ్చి ఆ అధికారి తనిఖీలు చేస్తుండటంతో వాహనం వాణిజ్య పన్నుల శాఖది కాదని, గుర్తింపుకార్డు చూపాలని వాహనదారులు వాగ్వాదానికి దిగడం చర్చనీయాంశంగా మారింది. ఇంత జరుగుతున్నా, సదరు వీడియో ఉన్నతాధికారులదృష్టికి వచ్చినా ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఈ విషయంపై జాయింట్ కమిషనర్‌శేషాద్రి స్పందిస్తూ ఈ సంఘటనపై విచారణకు ఆదేశించామని, విచారణానంతరం వాస్తవాలు ఉంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రోడ్డుపై వాహనదారులతో అధికారి వాగ్వాదం

పీడిత ప్రజల కోసం పోరు బాటలో పయనించాలి

- అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే వారికి నిజమైన నివాళి
- రజాక్ నగర్‌లో కామ్రేడ్ పెద్దన్న స్థూపం ఆవిష్కరణ - మొదటి వర్ధంతి సభలో పలువురు వక్తలు వెల్లడి

కామ్రేడ్ సి పెద్దన్న స్తూపం ఆవిష్కరణ

రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు చాకలి రంగన్న మాట్లాడుతున్న దృశ్యం

అనంతపురం, జనవరి 19, (ప్రభాతవార్త బ్యూరో)

పీడిత ప్రజల కోసం నిరంతరము పనిచేసిన కామ్రేడ్ తరిమల నాగిరెడ్డి, కామ్రేడ్ పెద్దన్నలాంటి అమరుల ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లేందుకు పోరుబాట పట్టాలని, అప్పుడే అమరుల త్యాగాలకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.. అనంతపురం నగరంలోని రజక నగర్ లో సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దివంగత కామ్రేడ్ పెద్దన్న మొదటి వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ సి పెద్దన్న స్థూపాన్ని సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర నేతలు ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి అభిమానులు, కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు సి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన మొదటి వర్ధంతి సభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ, ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గణేష్ పండా, జె కిషోర్ బాబు, శ్రీ విముక్తి సంఘటన రాష్ట్ర నాయకురాలు లక్ష్మి, డాక్టర్ విజయ, కర్ణాటక రాజ్య రైతు సంఘం నాయకులు మాధవ రెడ్డి, సిపిఐ ఎంఎల్ నాయకులు నాగరాజు తో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు చాకలి రంగన్న, నాగేశ్వరరావు, పరమేష్, కంబగిరి,మూర్తి, దస్తగిరి, శ్రీరాములు తదితరులు పాల్గొని కామ్రేడ్ పెద్దన్న పేదల కోసం చేసిన సేవలను, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలను వివరించారు. కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కామ్రేడ్ పెద్దన మిగతా 3 లో...

02ATP27_02ATP27.qxd 19-01-2025 PM 10:10 Page 1

వైభవంగా శ్రీ యోగి వేమన జయంతి

రెడ్లు ఐకమత్యం కావాలన్న వేణు రెడ్డి

హిందూపురం జనవరి 19 ప్రభుతవార్త

బైక్ ర్యాలీలో వేణురెడ్డి, వెంకటేష్ రెడ్డి తదితరులు

శ్రీ సత్య సాయి జిల్లా రెడ్డి జేఏసీ సంఘం అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురంలో శ్రీ యోగి వేమన జయంతి వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి బైపాస్ రోడ్డు మీదుగా ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. వైఎస్ఆర్సిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, బిజెపి చెందిన కేంద్ర ప్రభుత్వ సిల్క్ సీడ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి తదితరులు బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. అదేవిధంగా ముదిరెడ్డిపల్లి లో జరిగిన

పల్లకి సేవలో వేణుగోపాల్ రెడ్డి తదితరులు

వేమన విగ్రహంకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

వేడుకల్లో వైసీపీ సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, కొటిపి హనుమంత రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణ్ రెడ్డి తదితరులు యోగి వేమన విగ్రహ పల్లకి సేవలో పాల్గొన్నారు. ఆటోనగర్ క్రాస్ లో ఉన్న వేమన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వేణురెడ్డి మాట్లాడుతూ అన్ని కులాల్లో ఐకమత్యం కనిపిస్తుంటే రెడ్డి కులస్తుల్లో మాత్రం అది కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో పిల్లలకు పేర్ల చివరలో రెడ్డి అనే పదాన్ని కూడా లేకుండా నామకరణం చేస్తున్నారన్నారు. ఇతర కులాల్లో ఒకరినొకరు ప్రోత్సహిస్తుంటుంటే రెడ్డి కులంలో కాళ్లు లాగే వారు ఉన్నారని విమర్శించారు. ఏపీలో రెడ్డి కులస్తులు ఎందరో సీఎంలు అయినప్పటికీ యోగివేమన జయంతిని అధికారికం చేయకపోవడం బాధాకరం అన్నారు. సమావేశంలో వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ నేడు నిర్వహించిన జయంతి వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఐక్యతతోనే ఏదైనా సాధ్యమని పార్టీలకు అతీతంగా ఏకం కావాలన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ నాగభూషణ రెడ్డి, కొల్లకుంట శివశంకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శబరీష్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలకు సేవా కార్యక్రమాలు నిర్వహిద్దాం

కంబదూరు ,జనవరి 19, ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి రామ్మోహన్ చౌదరి

ఈ నెల అనగా జనవరి 23న ఏపీ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కంబదూరు మండల వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు యువత ,తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి , మాజీ జెడ్పిటిసి కరణం రామ్మోహన్ చౌదరి ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నారా లోకేష్ జన్మదిన వేడుకలను పండగల జరుపుకోవాలని అన్నారు . టిడిపి నాయకులు రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు , ఆసుపత్రి అనాధాశ్రయాల్లో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయాలని తెలియజేశారు.

ఘనంగా ప్రజాకవి యోగ వేమన జయంతి వేడుకలు

ప్రజా కవి యోగ వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైఎస్ఆర్ సిపి మాజీ ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 19 ప్రభాతవార్త

ప్రజాకవి యోగి వేమన జయంతి వేడుకలను కళ్యాణదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ సమాజంలో మనిషి ఎలా మెలగాలో, విజ్ఞతను, వివేకాన్ని ఉపయోగిస్తూ ప్రతి విషయం తర్కబద్ధంగా ఎలా ఆలోచించాలో ఈప్రపంచానికి తెలియజెప్పిన తెలుగుకవి వేమన. కుల మతాలు, ప్రాంతీయ భేదాలు, లింగ వివక్ష లేకుండా ప్రతి మనిషీ మానవీయ విలువలను నిలుపుకుంటూ ఎలా బతకాలో చెప్పిన మానవవాది వేమన అని తలారి రంగయ్య కొనియాడారు ,ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి,పార్టీ ముఖ్య నాయకులు మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు ,ప్రజాప్రతినిధులు, నాయకులు, రెడ్డి సోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సోమవారం నుండి మండలంలో పశు వైద్య శిభిరాలు

బ్రహ్మసముద్రం జనవరి 19 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి పంచాయతీలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి నవీన్ కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు, దూడలకు నట్టల నివారణ కార్యక్రమం, ఆరోగ్య శిబిరం, కృత్రిమ గర్భధారణ పలు కార్యక్రమాలు ఈ శిబిరంలో జరుగును. ఇందుకుగాను మండల పరిధిలోని పశు వైద్య సిబ్బందిని రెండు బృందాలుగా విభజించి 31.01.2025 లోపు వీలైనంతగా ప్రతి పంచాయతీ అలాగే ఆమ్లెట్ విలేజెస్ లో కూడా ఈ కార్యక్రమం జరిపించాలని ప్రభుత్వం ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఉదయం 7:30 కు గ్రామాలకు చేరుకొని ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

700 మందికి ఉచిత చికిత్సలు

హిందూపురం టౌన్ జనవరి 19 ప్రభాతవార్త

పరిశీలిస్తున్న డాక్టర్ సురేంద్ర తదితరులు

జనసేన కన్వీనర్ ఉమేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీ యోగి నారాయణ సేవా సమితి, బెంగళూరు ఎం.ఎన్.రామయ్య హాస్పిటల్ నందయుక్త నిర్వహణలో ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణమంట పంలో జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సమితి అధ్యక్షులు రవి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, బాలాజీ, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, జనసేన అసెంబ్లీ కన్వీనర్ ఆకుల ఉమేష్, రాజ్యలక్ష్మి మోహన్ హాజరై పరిశీలించారు. రామయ్య హాస్పిటల్ నుంచి 40 మంది డాక్టర్లు, 25 మంది సిబ్బంది హాజరై రోగులకు వైద్య సేవలు అందించారు. క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు గుండె, మధుమేహం, రక్తపోటు, ఎముకలు, కంటి మొదలగు విభాగాలకు వైద్య పరీక్షలు ఉచితంగా మందులను అందించారు.

ఆర్ఎస్ఎస్ మార్చ్‌లో కదం తొక్కిన మహిళలు

మహిళా మార్చ్ దృశ్యం

హిందూపురం జనవరి 19 ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) అనుబంధ మహిళా విభాగం రాష్ట్ర సేవికా సమితి అనంతపురం విభాగ్ పథ సంచలన్ ఆధ్వర్యంలో ఆదివారం హిందూపురంలో మహిళా మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ బజార్ తదితర ప్రధాన రహదారుల్లో ప్రదర్శన కొనసాగింది. మహిళలు చేతిలో కర్రలు పట్టుకొని, కొంగు బిగించి దేశ రక్షణకు అవసరమైతే మేము సైతం సిద్ధం అంటూ కదం తొక్కారు.

జర్నలిస్టు పురుషోత్తం ఆకస్మిక మృతి

శోకసముద్రంలో కుటుంబం

అకస్మాత్తుగా మృతి చెందిన ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ పురుషోత్తం

కళ్యాణదుర్గం, జనవరి 19 ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ మీడియాలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న గన్నే పురుషోత్తం (51) ఆదివారం ఉదయం మృతి చెందారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఆర్టీవి ఛానల్ రిపోర్టర్ గా పనిచేస్తున్న పురుషోత్తం ఆకస్మికంగా మృతి చెందడం పట్ల పాత్రికేయ మిత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం పురుషోత్తం తన ఇంటివద్ద చిన్నగా తూలడంతో ఎదురుగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి ప్రాథమిక చికిత్సలు చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోనే తుదిశ్వాస విడిచారు. జర్నలిస్ట్ పురుషోత్తం మృతి పట్ల ఏపీయూడబ్ల్యూజే తాలూకా కార్యవర్గం సంతాపం ప్రకటించింది . జర్నలిస్ట్ మృతి పట్ల స్థానిక టిడిపి, వైసీపీ, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు నివాళి అర్పించారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పురుషోత్తమ్ కు భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు విజయవాడలో ఇంటర్ సెకండియర్ చదువుతుండగా, కూతురు స్థానికంగానే చదువుకుంటోంది. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న పురుషోత్తమ మృతి చెందడంతో బార్యా, పిల్లలు శోకసంద్రంలోని మునిగిపోయాడు. నాన్న లే నాన్న అంటూ కూతురు ఏడుస్తున్న దృశ్యం పలువురిని కంటతడి పెట్టించింది. పురుషోత్తం అంత్యక్రియలు సోమవారం నిర్వహిస్తున్నట్లు బంధువులు తెలిపారు.

నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు

రక్తదాన శిబిరంపై సమీక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం, జనవరి 19 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కళ్యాణ్ దుర్గం తెలుగుదేశం పార్టీ ప్రజా వేదికలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు టిడిపి యువ నేత దేవినేని ధర్మతేజ తెలిపారు. ఆదివారం ప్రజా వేదికలో నిర్వహించిన రక్తదాన శిబిరం సమీక్ష సమావేశంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, వివిధ మండల కన్వీనర్లు గోళ్ళ వెంకటేశులు, ధనుంజయ, శివన్న, మాజీ జడ్పిటిసి రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ తదితరులు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా వేదికలో నిర్వహించే రక్తదాన శిబిరంలో ప్రధానంగా యువకులు పాల్గొని రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాటి మనిషికి పునర్జన్మ నిచ్చే అదృష్టం రక్తదానం వలన సాధ్యమవుతుందని కనుక రక్తదానంతో బలహీన పడతామని మూఢనమ్మకాలను నమ్మకుండా రక్తదానం శిబిరంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వేమన జయంతి వేడుకలు

వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రెడ్డి సంఘం సోదరులు

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 19 ప్రభాతవార్త

వేమన జయంతి సందర్భంగా... ఆదివారం రోజున కళ్యాణదుర్గం పట్టణంలోని ఎస్ ఎల్ వి పాఠశాలలో నియోజకవర్గంలోని రెడ్డి సోదరులందరు సమావేశమై వేమన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సోదరులు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెడ్డి కుటుంబాలను సర్వే చేసి నిరుపేదలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించడంతో పాటు రెడ్డి బిడ్డలకు ఉద్యోగ ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలని, రెడ్డి కులస్తులంతా ఐకమత్యంగా ఉండి,సామాజికంగా ఆర్థికంగా మరియు రాజకీయ రంగాలతోపాటు నేడు సమాజం సమాజంలో వస్తున్న మార్పులను గమనించి ప్రతి కుటుంబ అభివృద్ధికి సంఘం తరఫున కృషి చేయాలని కొనియాడారు ఈ సందర్భంగా నూతన కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ ద్వారా రాబోయే రోజులు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

నేటి నుండి గ్రామదేవత జాతర ప్రారంభం

శెట్టూరు, జనవరి 19 ప్రభాతవార్త

శెట్టూరు మండలం ములకలేడు నేటినుండి ఐదు రోజులపాటు గ్రామదేవత మారెమ్మ జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్. లక్ష్మీ నాగరాజు మరియు ఎంపీటీస్జీ.. లింగప్ప. ఒక ప్రకటనలో తెలియజేశారు. జాతరకు సంబంధించిఅన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని స్థానిక ప్రజలు మరియు ప్రభుత్వ అధికారుల సహాయ సహకారంతో ఈ జాతర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఇటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు కూడా నిర్వహిస్తున్నారని ఎంపీటీసీ సర్పంచ్ తెలియజేశారు.

ముప్పలకుంటలో సోమవారం అనుష్టానం

బ్రహ్మసముద్రం జనవరి 19 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం ముప్పలకుంట గ్రామంలో శ్రీముమ్మడీ శాంత లింగేశ్వర స్వామివారి అనుష్టానం చేసి 26సంవత్సారాలు పూర్తి అయిన సందర్భంగా 20తేది, సోమవారం అనుష్టానోత్సవం నిర్వహించనున్నారు. కేదార్నాథ్ ఆలయం ఆస్థాన స్వామిజీ శ్రీ నాల్వడీ శాంత లింగేశ్వర స్వామి వారి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 8.00గంటలకు మహా కుంబాభిషేకం, గ్రామంలో స్వామి వారి ఊరేగింపు, ధ్వజారోహణం, ఆలయంలో అభిషేకం పూజలు నిర్వహించనున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటి సభ్యులు కోరుతున్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

మాజీ సర్పంచ్ వన్నూరమ్మ ఫైల్ ఫోటో

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 19 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం మానిరేవు గ్రామంలో మాజీ సర్పంచ్ వన్నూరమ్మ కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున సాయంకాలం స్వర్గీయలయ్యారు మాజీ సర్పంచ్ వన్నూరమ్మ గ్రామంలో మంచి సేవలు అందించారు ఆమె మరణ వార్త విన్న గ్రామస్తులు తీవ్ర దిర్భాంతకి గురయ్యారు దహన సంస్కరణలు సోమవారం రోజున నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఘనంగా శ్రీయోగివేమన జయంతి వేడుకలు

లేపాక్షి, జనవరి 19 ప్రభాతవార్త

శ్రీయోగివేమన చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

లేపాక్షి మండల కేంద్రంలో ఆదివారం ప్రముఖ ప్రజాకవి, సమాజ సంస్కర్త శ్రీయోగివేమన జయంతి వేడుకలను రెడ్డి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీయోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతిని, తెలుగువారి కీర్తిని దశదిశలా వ్యాపింపచేసిన మహాకవి యోగివేమన అన్నారు. మేమన పద్యం రానివారు వుండరన్నారు. ఆయన రచించిన పద్యాలకు వున్న ప్రజాదరణ మాటల్లో చెప్పలేమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు బాణాల శ్రీనివాసరెడ్డి, అంజినరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, బైరాపురం రవీంద్రరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అంజినరెడ్డి, గంగిరెడ్డి, జయరాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాబురెడ్డి, నరసింహారెడ్డి, వేణురెడ్డి, గోపాల్‌శరణ్‌రెడ్డి, రెడ్డి మాధవరెడ్డి, ఓబిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గంగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బుద్దారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మ హత్య

కంబదూరు, జనవరి 19, ప్రభాతవార్త

కంబదూరు మండలంలో ఒక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న ఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఓబుగాని పల్లి గ్రామానికి చెందిన చాకలి రాజన్న (28) అనే వ్యక్తి మద్యానికి బానిసై రోజు మద్యం సేవిస్తూ ఉండడంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో అతను మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు.మృతునికి ఇద్దరు భార్యలు కుమారుడు ఉన్నారు.

అంబిగర చౌడయ్య జయంతి వేడులకు

ప్రభుత్వ విప్‌ను సన్మానిస్తున్న బెస్త కులస్థులు

కణేకల్లు, జనవరి 19 ప్రభాతవార్త:

కణేకల్లు మండల కేంద్రంలో బెస్త కులస్థులు ఆధ్వర్యంలో అంబికార చౌడయ్య జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. అంబిగర చౌడయ్య చిత్రపటాన్ని రథంపై ప్రత్యేకంగా అలంకరించి పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు, వందలాది మంది మహిళలు హరతులు పట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను గజమాలతో బెస్త కులస్థులు సన్మానించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మెట్టు గోవింద రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మెట్టు

కణేకల్లు, జనవరి 19 ప్రభాతవార్త:

కణేకల్లు పట్టణం నందు కాంట్రాక్టర్ కలందర్ కుమార్తె సన వెడ్స్ అజహర్ ఖాన్ లను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపిన రాయదుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త శ్రీ మెట్టు గోవింద రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరే రాజగోపాల్ రెడ్డి, అనంతపురం జిల్లా వైయస్సార్‌సిపి ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, కోశాధికారి గనిగేర పాటిల్ నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ ఉషారాణి, మండల కన్వీనర్ మాల్యం పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, కోఆప్షన్ చిన్నా సర్మస్, కొత్తపల్లి రామ్మోహన్ రెడ్డి, వేమన్న, ఎర్రగుంట రామిరెడ్డి, కలేకుర్తి సర్పంచ్ భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో రోడ్ సేఫ్టీ వారోత్సవాలు

- వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

- 6 వాహనాలు సీజ్

కళ్యాణదుర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో నిర్వహిస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం, జనవరి 19 ప్రభాతవార్త

పట్టణంలో ఆదివారం రోడ్ సేఫ్టీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో పట్టణములో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వేగము కంటే ప్రాణం ముఖ్యమని, ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మద్యం సేవించి ఏ వాహనాన్ని నడప రాదని వాహన చోదకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే వాహనాలు నడిపేందుకు తగినలైసెన్సులు తీసుకోవాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించు కోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆరు మందికి చెందిన వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు కూడా పాల్గొన్నారు.

గంగవరం గ్రామ పెయింటర్ కృష్ణ మృతి

బెలుగుప్ప, జనవరి 19 ప్రభాతవార్త

పెయింటర్ కృష్ణ (ఫైల్‌ఫోటో)

బెలుగుప్ప మండల పరిధిలో గంగవరం గ్రామానికి చెందిన పెయింటర్ కృష్ణ (36) శనివారం ఇండియన్ గ్యాస్ లారీ గుద్దడంతో అక్కడికక్కడే మృతి చెందారని భార్య తిమ్మక్క తెలిపారు. వివరాల మేరకు పేయింటర్ వృత్తి రీత్యా పత్తికొండకు వలస వెళ్లారు. శనివారం రాత్రి 11 గంటలకు లోడ్‌గా ఉన్న గ్యాస్ సిలెండర్ లారీ నిలబెట్టడంతో మృతుడు ద్విచక్ర వాహనంతో ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయినందుకు కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకున్నారు.

గుత్తిలో పగలే వెన్నెల

గుత్తి, జనవరి 19 ప్రభాతవార్త

పట్టపగలు వీధిలైట్లు వెలుగుతున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో వీధిదీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. సంబంధిత మున్సిపల్‌శాఖ అధికారుల బాధ్యతారాహిత్య కారణంగా పగలే దీపాలు వెలుగుతూ తద్వారా మున్సిపాలిటీకి విద్యుత్ బిల్లుల రూపేనా వేలాది రూపాయలు అదనపు భారం పడుతోంది. ట్రాన్స్‌కో సిబ్బందితో మున్సిపల్‌శాఖ సిబ్బందికి సమన్వయం లేకపోవడంతోనే ఈ సమస్య ఉత్పన్నమవుతోందని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఒకవైపు పలుచోట్ల రాత్రి సమయాల్లో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మరోవైపు కొన్నిచోట్ల నిరంతరం విద్యుత్ దీపాలు వెలుగుతూనే వున్నాయంటూ ప్రజలు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు.

03ATP19_03ATP19.qxd 19-01-2025 PM 10:39 Page 1

డొక్కా సీతమ్మ నిత్యాన్నదాన నిలయం సందర్శన విజ్ఞాన విహార యాత్ర పోస్టర్లు విడుదల

పోస్టర్లను ఆవిడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 1 ప్రభాతవార్త

ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ నిత్యాన్నదాన నిలయం సందర్శన విజ్ఞాన విహారయాత్ర పోస్టర్లను ఆదివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2024 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన మాటకు కట్టుబడి తూర్పుగోదావరి జిల్లాలోని లంకల గన్నవరంలో ఉండే డొక్కా సీతమ్మ నిత్యాన్నదాన నిలయం సందర్శనకు సాంఘిక శాస్త్రి ఉపాధ్యాయుడు బూడిద నాగేంద్ర అవకాశం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, అకుతోటపల్లి టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్, స్టోర్ డీలర్ రాగే మురళీమోహన్, ఆకుతోటపల్లి స్టోర్ డీలర్ మండల చంద్రశేఖర్, చియ్యేడుగ్రామ అంకె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలి

పోస్టర్లను ఆవిడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 19 ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు, అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్, స్థానికుపాధ్యాయ భవనంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధిలో జిల్లా రాష్ట్రసాయిలో ప్రథమ స్థాయిలో నిలపడానికి అందరూ కలిసి పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం రెడ్డి, ప్రధానో పాధ్యాయులు శంకర్‌నారాయణ పాల్గొన్నారు. గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరణ సందర్భంలో జిల్లాప్రధాన కార్యదర్శి దేగవత్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడతామని ఉపాధ్యాయ హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తామని కొనియాడారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 14 కేసులు నమోదు

రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జనవరి 19 ప్రభాతవార్త

జాతీయ భద్రతా వారోత్సవాలు 2025లో భాగంగా అనంతపురం జిల్లాలో రోడ్డు సేఫ్టీ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహించారు. ముఖ్యంగా పోలీసు అధికారులతో కలసి శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు తెలిపారు. వీటితోపాటు శనివారం మొత్తంగా 78 కేసులు నమోదు చేసి, రూ.6.73,970ఫైన్స్ కలెక్టర్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఆదివారం సైతం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కార్ సేఫ్టీ బెల్ట్ ధరించడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహజంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

వేమన విజ్ఞానం వెలుగులోకి రావాలి

వేమన జయంతి సభలో మాజీ వైస్ ఛాన్సలర్ హుసేన్ రెడ్డి వెల్లడి

వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో వేమన జయంతి కార్యక్రమం దృశ్యం

అనంతపురం, జనవరి 19, (ప్రభాతవార్త బ్యూరో)

వేమన పద్యాలలోని నైతిక మానవతా విలువలతో పాటు ఆనాటి విజ్ఞాన అంశాలు కూడా వెలుగులోకి రావాలని శ్రీ కృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, రసాయన శాస్త్ర ఆచార్యులు హుసేన్‌రెడ్డి పేర్కొన్నారు. వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక యస్.యస్. బి.యన్ కళా శాల ప్రాంగ ణంలో వేమన జయంతి సందర్భంగా పౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన హుసేన్ రెడ్డి పాల్గొని వేమన మార్గం భావిత రాలకు స్ఫూర్తి దాయకమని, సమాజ పురోగతికి శాస్త్రీయ ఆలోచనలకు వేమన తాత్వకత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమన చిత్రపటానికి పూలమాల సమర్పించారు. వేమన పౌండేషన్ కార్యక్రమాల నివేదికను కార్యదర్శి డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి వివరించారు. వేమన భావాజాలం సమాజంలోనికి తీసుకెళ్లడానికి ఈ సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విశ్రాంత ఆచార్యులు బయారెడ్డి, రవీంద్రారెడ్డి, సామాజిక నాయకులు కె.వి రమణ, విశ్రాంత ఉద్యోగులు మనోహర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, కవి టివి రెడ్డి, పౌండేషన్ సభ్యులు లోకన్న, కృష్ణారెడ్డి, నాగశేషారెడ్డి, పరంధామరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

కామ్రేడ్ సి పెద్దన్న రాజీ పడని పోరాట యోధుడు

ఏపీ ఎఫ్ టి యు (న్యూ)రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా వెల్లడి

ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం

పెద్దన్న వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన దృశ్యం

అనంతపురం, జనవరి 19, (ప్రభాతవార్త బ్యూరో)

సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు కమిటీ పెద్దన్న హాలో పెరుగుని పోరాట యోధుడని (న్యూ)రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా అన్నారు. రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెద్దన్న వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ పండా మాట్లాడుతూ కామ్రేడ్ పెద్దన్న చిన్న వయసు నుంచే కమ్యూనిస్టు ఉద్యమాలవైపు ఆకర్షితులై అయ్యా రన్నారు. తరిమెల నాగిరెడ్డితో పాటు విప్లవ ఉద్యమలో పని చేసారన్నారు. ఎన్జీవో అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయన ప్రభుత్వ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి పీడత వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఏపీ లైటింగ్స్, ఆయిల్ ఫెడ్, పంపు మెకానిక్స్ యూనియన్ తది తర సంఘా లకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. Apftu (న్యూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులు సకాలంలో రక్తం అందక ప్రాణాలను పోగొట్టుకుంటునాన్నరన్నారు. రక్తదానంతో వారి ప్రాణాలను కాపాడిన వారవుతార్నారు. ఈ కార్యక్రమంలో మానవత రక్తదాతల సంస్థ కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి, సభ్యుడు సలీం, సంఘం నాయకులు రాజా, హాజీ వలి, చక్రపాణి, రమ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండుగగా పెద్దమ్మతల్లి జాతర - జనసందోహంతో కడవకల్లు



ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన పెద్దమ్మతల్లి

ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన పెద్దమ్మతల్లి

పుట్లూరు, జనవరి 19 ప్రభాతవార్త

మండలంలోని కడవకల్లు గ్రామంలో పెద్దమ్మతల్లి జాతర ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసి ప్రత్యేక అలంకరణ చేసి శనివారం రాత్రి కుంభం పోసి దున్నపోతును అమ్మవారికి బలి ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజలు జంతుబలి చేశారు. జాతర సందర్భంగా కడవకల్లు గ్రామం జనసంద్రంగా మారింది. ఆదివారం సాయంత్రం అమ్మవారి ప్రతిమను ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించాలి

- జిఎస్‌టి భారాన్ని తొలగించండి - జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేద్దాం - ఎల్ఐసి ఉద్యోగుల సంఘం

తాడిపత్రిటౌన్, జనవరి 19 ప్రభాతవార్త

ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం తాడిపత్రి బ్రాంచ్ అధ్యక్షులు పి.సురేష్, ప్రధాన కార్యదర్శి జి.రాము ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జనవరి 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

245 ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల మోసాల నుండి ప్రజలను కాపాడేందుకే వాటి స్థానంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసిని ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసిని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వుందన్నారు. గత 69 ఏళ్లుగా ప్రజల సొమ్ము ప్రజా సంక్షేమానికి అనే నినాదంతో ఎల్ఐసి సంస్థ దేశ ఆర్థిక వ్యవస్థలో 51 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిందని, అనుక్షణం దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తోందన్నారు. ఆరోగ్యం, బీమా ప్రతి భారతీయునికి కనీస అవసరాలని హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జిఎస్‌టి భారాన్ని పూర్తిగా తొలగించాలన్నారు. ఎల్ఐసి సంస్థకు వెన్నెముకలుగా వున్న 14 లక్షల మంది ఏజెంట్ల న్యాయమైన సమస్యలపై వారి సంఘాలతో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పని భారం పెరిగిందని, తక్షణం క్లరికల్, సబ్ స్టాఫ్ రిక్రూట్మెంట్ చేపట్టాలని వారు కోరారు.

జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేయండి : ఎల్ఐసి దేశవ్యాప్తంగా ప్రత్యేక వ్యాపార దినంగా జనవరి 20న ప్రకటించిందని ఈ పిలుపును జయప్రదం చేయాలని వారు కోరారు. అనేక ఆకర్షణీయమైన నూతన పాలసీలు అందుబాటులో వున్నాయని, ప్రజలు ఎల్ఐసిలో పాలసీలు తీసుకోవాలని తద్వారా తమ కుటుంబాలకు బీమా రక్షణ, దేశ ఆర్థిక వ్యవస్థకు స్వావలంబన కల్పించాలని వారు కోరారు. బీమా రక్షణకు, రాబడికి, సేవలకు, చెల్లింపులకు నికరమైన ప్రభుత్వ హామీ వుండడం ఎల్ఐసి ప్రత్యేకతలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

ఎనిమిది నెలలుగా వేతనాల కోసం ఎదురు చూపు

పాత బకాయిల గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన

యాభై రూపాయలతో మా శ్రమను కొనుగోలు చేస్తున్నారు !

ఆవేదన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

విడపనకల్లు జనవరి 19 ప్రభాత వార్త :

మండల పరిధిలోని ఆర్. కొట్టాల గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న ఓంకారి, రామాంజినేయులు తమకు న్యాయం జరగాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా తమకు రావాల్సిన వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు. సాధారణ నిధులు లేవన్న కారణంతో వారికి జీతాలు చెల్లించకుండా, ఆరు నెలల క్రితం విధుల నుండి తొలగించారు. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు తమ బకాయిల విషయమై అధికారులను ప్రశ్నిస్తే, మిమ్మల్ని ఎవరూ చూడలేదు అని అర్థం లేకుండా సమాధానాలు ఇచ్చి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కార్యాలయంలో తాత్కాలిక పనులు : మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, విధుల నుండి తొలగించిన తర్వాత, ఏదైనా ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినప్పుడు ఎంపీడీవో కార్యాలయంలో వీరిని పిలిచి, పని చేయించుకుంటున్నారు. కానీ ఆ పనులకు ప్రతిఫలంగా వీరికి గౌరవప్రదమైన వేతనం అందించడం బదులు, ఉగ్గాని, మిర్చి తినిపించి, యాభై రూపాయ లతో సరిపెడుతున్నారు. మా కు రావలసిన వేల రూపా య ల బకాయిలు పట్టించుకోని అధికారులు కేవలం యాభై రూపాయలతో మా శ్రమను కొనుగోలు చేసున్నారని చేతి లో యాభై రూపాయలు పెట్టి పంపించడం బాధాకరం అం టూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామీణాభివృద్ధి శాఖ విస్తరణాధికారి సత్యబాబు వివరణ : ఈ అంశంపై పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ విస్తరణాధికారి సత్యబాబు మాట్లాడుతూ "గ్రామ పంచాయతీ కార్మికుల తొలగింపు వాస్తవమే. అయితే వారికి చెల్లించవలసిన బకాయి లను గ్రామ సర్పంచ్‌తో చర్చి ంచి, త్వరలోనే వారికి వేతన బకాయిలు అందించేం దుకు చర్యలు తీసుకుంటాము" అని తెలిపారు.

పప్పుశనగ పంటకోత ప్రయోగాలు

పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

పుట్లూరు, జనవరి 19 ప్రభాతవార్త

మండలంలోని శనగలగూడూరు గ్రామంలో ఆదివారం వ్యవసాయాధికారులు పప్పుశనగ పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతు బి.రమేష్ పొలంలో 5 ఇంటు 5 నిష్పత్తిలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 1.650కిలోల దిగుబడి వచ్చిందని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఒ సూర్యనారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు. అలాగే పుట్లూరు గ్రామంలో పప్పుశనగ పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా రైతు జగదీశ్వర్‌రెడ్డి పొలంలో 5 ఇంటు 5 నిష్పత్తిలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 2.050 కిలోల దిగుబడి వచ్చిందన్నారు. అలాగే రైతు లక్ష్మినారాయణరెడ్డి పొలంలో 5 ఇంటు 5 నిష్పత్తిలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 1.850 కిలో దిగుబడి వచ్చిందని ఏఒ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ హరి, విహెచ్ఏ మురళి, ఇన్సూరెన్స్ ఏజెంట్ షమీర్, రైతులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి సర్వేపై అవగాహన

కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, జనవరి 19 ప్రభాతవార్త

ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 2వతేదీ వరకు కుష్టువ్యాధిపై ఇంటింటికి తిరిగి ప్రజలకు పరీక్షలు చేపించాలని డాక్టర్ అమర్నాథ్ ఆదివారం ఆశావర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ శరీరంపై స్పర్శలేని మచ్చలు, రాగిరంగు కలిగిన మచ్చలు, అనుమానిత కేసులు గుర్తించి పిహెచ్‌సికి పంపించాలని డాక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఒ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ కె.శ్రీనివాసులు, పిహెచ్ఎన్ హేమలత, నాగలక్ష్మమ్మ, ఎంఎల్‌హెచ్ఎస్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

దేవరలో పాల్గొన్న సిపిఐ నాయకులు

దేవరకు హాజరైన సిపిఐ నాయకులు

తాడిపత్రిటౌన్, జనవరి 19 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన సిపిఐ నాయకులు ఆదివారం పుట్లూరు మండలం కడవకల్లు గ్రామంలో జరిగిన దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు. సిపిఎం పార్టీ పుట్లూరు మండల కార్యదర్శి సూరి ఆహ్వానం మేరకు సిపిఐ నాయకులు ఈ దేవరలో పాల్గొన్నారు.

పుట్లూరు ఎస్ఐగా ఇ.వి వెంకటనరసింహ బాధ్యతలు

ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఇవి వెంకటనరసింహ

పుట్లూరు, జనవరి 19 ప్రభాతవార్త

పుట్లూరు మండల ఎస్ఐగా ఇ.వి వెంకటనరసింహ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న హేమాద్రి తిరుపతి జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో తిరుపతిలో విధులు నిర్వహిస్తున్న వెంకటనరసింహ పుట్లూరు మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పుట్లూరు మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షిస్తానని ఆయన తెలియచేశారు.

ఫిబ్రవరి 4న బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు

-వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామస్థులు

రథసప్తమి వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు, గ్రామస్థులు

ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల రాష్ట్రంలోనే రెండవదిగా చెప్పబడే ప్రసిద్ధ సూర్యనారాయణస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మాఘమాసం ఫిబ్రవరి 3,4 తేదీలు షష్ఠి, సప్తమి సోమ, మంగళవారాల్లో రథసప్తమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సూర్యనారాయణస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ చత్రగుడి చిరంజీవి తెలిపారు. ఆదివారం ఆలయంలో అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామస్థులతోకలిసి రథసప్తమి వాల్‌పోస్టర్లను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం 3వ తేదీన షష్ఠి మహాగణపతి పూజ, గంగపూజ, గోపూజ,నవగ్రహ ఆరాధన, కలశస్థాపన, ఏకావర్తి మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ,మూలమంత్ర హోమాలు తదితర పూజలు జరుగుతాయన్నారు. 4న మంగళవారం సప్తమి ప్రాతంకాల షోధశోపచారపూజ, ఈశ్వరునికి మంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, అష్టోత్తరశతక్షీర కుంబాభిషేకం, సూర్యునికి మహాసౌర పూర్వక అరుణ రుద్రభిషేకం, మహా మంగళ హారతి కార్యక్రమాలు అనంతరం ఛాయా ఉష సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాన్నం నుంచి మహాగణపతి, నవగ్ర, మృత్యుంజయ, అయుష్య, రుద్రస్వాహాకార, మహాసౌర పూర్వక అరుణహోమం, దుర్గా సూక్త హోమం, మహా పూర్ణాహుతి జరుగుతుందన్నారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రకాష్‌స్వామి, మల్లికార్జునస్వామి, కమిటీ సభ్యులు మహేంద్రగౌడ్, చత్రగుడి సుధాకర్, కృష్ణమోహన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిపత్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

పుట్టపర్తి, జనవరి 19, ప్రభాతవార్త

కేంద్ర అగ్నిపత్ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ యువతకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నందు వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నందు క్లర్క్, టెక్నికల్ కేడర్ సంబంధించిన ఉద్యోగాల భర్తీకి కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేశారు. చివరి తేదీ 27.1.2025 వెబ్సైట్ నందు పరిశీలించుకోవాల్సిందిగా నిరుద్యోగ యువతను కోరారు. https://agnipathvayu.cdac.in వెబ్ సైట్ లేదా, కమాండింగ్ ఆఫీసర్,12 ఎయిర్ మెన్ సెలక్షన్ సెంటర్. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, సికింద్రాబాద్ వారు సదరు ప్రకటనలో తెలియజేసినట్లు తెలిపారు.

జిల్లాలో క్రైమ్ నియంత్రణ జాగృతికై 5కే మారథాన్ పరుగు

- జిల్లా ఎస్పీ డా.శోభారాణి నేతృత్వంలో పలు సంఘసంస్థల పదాధికారులచే పరుగు

రోడ్డు భద్రత-సైబర్ సురక్షతా మాసాచరణ సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఏర్పరిచిన 5కే మారథాన్ పరుగును ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా.శోభారాణి

బళ్లారి, జనవరి19, ప్రభాతవార్త; జిల్లాలో రోడ్డు భద్రత-సైబర్ క్రైమ్ నియంత్రణ మాసాచరణ సందర్భంగా నగరంలో సార్వజనికులకు జాగృతి కల్పించేందుకు స్థానిక నూతన జిల్లా పాలనా భవనం నుంచి 5కే మారథాన్ పరుగును జిల్లా పోలీసుశాఖ ఆదివారం ఉదయం చేపట్టింది. 5 కి.మీ. ఈ పరుగును ఐజీపీ బి.ఎస్.లోకేష్‌కుమార్, జిల్లా ఎస్పీ డా.శోభారాణి, డి.సి.ప్రశాంత్‌కుమార్ మిశ్రాలు ప్రారంభించారు. పరుగులో జిల్లాలోని వివిధ తాలూకాల పోలీస్‌స్టేషన్‌ల నుంచి డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సుమారు 1500 మంది సార్వజనికులు, ఎన్‌సీసీ కేడెట్లు, విద్యా ర్థులు, ఏడీసీ మహమ్మద్‌జుబేరా తదితరులు పాల్గొన్నారు. జిల్లా పాలనా భవనం నుంచి ప్రారంభమైన 5కే మారథాన్ పరుగు నగరంలోని సంగం సర్కిల్, రాయల్ సర్కిల్, బెంగళూరు రోడ్డు, మోతీ సర్కిల్, రంగమందిరం క్రాస్, తాలూకా కార్యాలయం సర్కిల్, రాయల్ సర్కిల్ మీదుగా తిరిగి జిల్లా పాలనాభవనంకు చేరుకుంది. ఏదేని నేరం జరిగిన సమయంలో తక్షణం పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ఇటీవలి రోజుల్లో సైబర్ వంచన కేసులు అధికమవుతున్నాయని, సైబర్ వంచనకు హెచ్చుగా విద్యావంతులే మోసపోతున్నారని, పోలీసు వ్యవస్థలో డిజిటల్ అరెస్టు చేసే పద్ధతి ఉండదని, సార్వజనికులు ఇది తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా తక్షణమే సదరు కాల్‌ను ఆఫ్ చేసుకోవాలని, తిరిగి చేస్తే ఆ కాల్‌ను కట్ చేయాలని ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ డా.శోభారాణి పరుగులో పాల్గొన్న వారికి చెప్పారు. ఐజీపీ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ సైబర్ వంచనకు గురైన ఒక గంటలోగా 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డుపై ట్రాఫిక్ నియమాలను పాటించేందుకు ప్రజల కొరకు ఒక యాప్‌ను సిద్ధం చేసినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ చెప్పారు. మహిళా విభాగంలో హుబ్లీకి చెందిన షాహీన్ ప్రథమ స్థానం, దార్వాడ విజయలక్ష్మి ద్వితీయ, బళ్లారి మేరీ, నళిని, ప్రియాంక తృతీయ బహుమానాలు పొం దారు. పురుషుల విభాగంలో బెంగళూరు గోపీ ప్రథమ, బెళగావి శివానంద్ ద్వితీయ, దార్వాడ వినాయక తృతీయ స్థానాలు సాధించి బహుమతులు పొందారు. మిగిలిన రెండు విభాగాల్లో ఏడు మందికి ప్రోత్సాహకర బహుమతులు అందజేశారు.

మహాయోగి వేమన వచనతత్వాలు అందరికీ అనుసరణీయం

- యోగివేమన 613వ జయంతోత్సవంలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

యోగి వేమన జయంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

సభలో పాల్గొన్న రెడ్డి సమాజం ప్రజలు

బళ్లారి, జనవరి19, ప్రభాతవార్త; శ్రేష్ట వచనకారుడు, కవి, సమాజ చింతకుడు, మానవాళి అభివృద్ధికై శ్రమించిన మహాయోగి వేమన జీవనసారం, రచనలు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన పద్యాలు, వచనతత్వాలు అనుసరణీయమని స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలో జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన మహాయోగి వేమన జయంతి కార్యక్రమాన్ని వేమన చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులు అర్పించడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రెడ్డి సమాజం ప్రజలు ఆర్థికంగా సబలురు సంకష్టంలో ఉన్న ప్రజలకు తక్షణం ఆర్థికంగా సాయపడే గుణం కలిగి ఉంటారని, అలాగే సమాజంలో మిగతా సముదాయం ప్రజలతో అవినాభావ సంబంధాలు కలిగి ఉండి నాయకత్వపు లక్షణాలు కలిగి ఉంటారని, తన రాజకీయ అభివృద్ధికి ఇతర సమాజాల ప్రజల మాదిరిగానే రెడ్డి సమాజం ప్రజల సహకారం కూడా ఉన్నదన్నారు. నగరంలోని తాళూరు రోడ్డుకు మహాయోగి వేమన పేరును నామకరణం చేసే విషయమై ఇప్పటికే నగరపాలికె సర్వసభ్య సభలో తీర్మానించినట్లు, వీలైనంత త్వరగా దీనిని కార్యరూపానికి తీసుకొస్తామన్నారు. బళ్లారిలో రెడ్డి సమాజానికి చెందిన ఆడపిల్లలకు చదువుకునేందుకు వీలుగా వసతిగృహం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపిన ఆయన, నగరంలో రెడ్డి భవనం నిర్మాణ కార్యం పూర్తి అయ్యే దశకు చేరుకున్నది. త్వరలోనే దీనిని ప్రారంభిస్తామని వెల్లడించారు. మేయర్ ముల్లంగి నందీష్ మాట్లాడుతూ 15వ శతాబ్దపవు వచనకారుడైన మహాయోగి వేమన వచనాలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడుతున్నట్లు, ఆయన తత్వాలను మనమంతా పాటించాలని పిలుపునిచ్చారు.

04ATP19_04ATP19.qxd 19-01-2025 PM 10:22 Page 1

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

- రోటరీ క్లబ్ సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

కుట్టు మిషన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త

పేద మహిళలు ఉపాధి పొందుతూ.. ఆర్థికంగా ఎదగాలన్న ఉద్దేశ్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ అనంతపురం కమిటీ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ ప్రెసిడెంట్ బాలకోటిరెడ్డి హాజరయ్యారు. ఆదివారం ఉదయం అనంతపురం క్లబ్ ఆవరణంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేతుల మీదుగా వందమందికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మహిళలకు కుటుంబ స భ్యులు అడిగి వారి ఆర్థిక పరిస్థితి కుటుంబ విషయాలను అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ సేవలు ఎన్నో కుటుంబా లకుఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఉచిత కంటి వైద్య శిబి.రాలు, పోలియో నిర్మూలనకు ఆ సంస్థ చేస్తున్న కృషి అభినందనీ యమ న్నారు. కుల, మత బేధం లేకుండా ఇలాంటి సేవా కార్యక్ర మాలు ఎన్నో రోటరీ క్లబ్ సభ్యులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పేద మహిళలకు ఆర్థిక సాయం మాత్రమే కాకుండా వారు ఉపాధి పొందే విధం గా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం న్నారు. అయితే రోటరీ క్లబ్ సేవలు అనంతపురం జిల్లా సర్వజనాసుపత్రి వంటి చోట్ల కూడా ఉంటే చాలా బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రోటరీ క్లబ్ సంస్థ ఆదిశగా ఆలోచిం చా లని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసా ద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అనం తపురం అధ్యక్షుడు భవాని రవికుమార్, సెక్రెటరీ జిల్లా హర్ష, సభ్యులు మేడా అరవింద్, తస్కిన్‌కౌర్, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, పద్మశా లి ఫెడరేషన్ అండ్ కార్పోరే షన్ డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన ఎన్టీఆర్

ఎన్టీఆర్ స్ఫూర్తితో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా కృషి చేస్తా - ఆకట్టుకున్న తెలుగు సినీ స్వరాభిషేకం - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

నందమూరి తారక రామారావు వర్ధంతి సభలో ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జనవరి 19 ప్రభాతవార్త

తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తం తీసిన నందమూరి తారక రామారావు కీర్తి అజరామరమని, సమాజమే దేవాలయంప్రజలే దేవుళ్ళుగా ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకే తీసుకువచ్చి పాలించిన తీరు నేటికీ ఆదర్శమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కళ్యాణి సంగీత సాహిత్య కళావేదిక వ్యవస్థాపకులు రాధాస్వామి 76వ జన్మదినం సందర్భంగా పట్టణములోని శ్రీ సాయి సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి కళ్యాణమంటపములు 5 మాన్ కమిటీ వివిధ సంఘాల ఆధ్వర్యంలో తెలుగు సిని స్వరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎన్టీఆర్ రాధాస్వామి చిత్రపటాలకు పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో తెలుగు సినీ స్వరాభిషేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రజల సహకారంతో కృషి చేస్తానని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. కళ్యాణదుర్గం కరువుకు శాశ్వత పరిష్కారంగా జీడిపల్లి రిజర్వాయర్ నుండి 114 చెరువులకు సాగునీరు అందించే పథకానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి అమలు చేసేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. అవినీతి లేని పాలనను అందించాలనేది తన ఆశయమని, ఎక్కడైనా పొరపాట్లు జరుగుతుంటే తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిసంక్షేమం సమపాలలో చేయాలని తాను చేస్తున్న కృషికి ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంగీత స్వరాభిషేక నిర్వాహకులు గాయకుడు రామాంజనే యులు ఆధ్వర్యంలో నిర్వహి ంచిన స్వరాభిషేక కార్యక్ర మం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం రాధాస్వామి కుటుంబ సభ్యులు స్వరాభిషేక కార్యక్రమ నిర్వా హకులు కరణం మల్లికార్జున బాబు, గొంచికార్ మల్లికార్జున, లింగప్రసాద్, కిషోర్ కుమార్, గాయకుడు రామాంజనేయులు, నరసింహులను శాలువుల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు జియావుద్దీన్, చంద్రశేఖర్, డిఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ సెంటర్లను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కో ఆర్డినేటర్ నారపరెడ్డి

గూగుల్ షీట్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 19 ప్రభాతవార్త

జిల్లాలో అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో ఈ నెల 21 నుండి 30 వతేదీ వరకు అన్ని మండలాల్లో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయాలని గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దానికి అనుగుణంగా అనంతపురం జిల్లాలో ప్రతి మండలం ప్రతి మున్సిపాలిటీలో ఆధార్ క్యాంపుకు సంబంధించి షెడ్యూల్ ఏర్పాటు చేస్తామని జిల్లా కో ఆర్డినేటర్ నారపరెడ్డి అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవా కేంద్రాలు నిర్వహి స్తునటువంటి కార్యదర్శులు, కామన్ సర్వీస్ సెంటర్ కలిపి షెడ్యూల్ ఏర్పాటు చేశామని, మండలాలు, మున్సిపాలిటీల్లో ఏ ఆధార్ అయితే వర్క్ అవుతున్నాయో వాటికి మాత్రమే షెడ్యూల్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అంగన్‌వాడి సెంటర్‌లో ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

అంగన్‌వాడి సెంటర్లలో అనుకూలంగా లేకపోతే సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని పైన ఇచ్చినటువంటి గూగుల్ షీట్‌లో కేవలం మ్యాపింగ్ మాత్రమే చేయడం జరిగిందని, మండల లెవల్లో మీటింగ్ జరిగిన తరువాత ఏ రోజు ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేయాలో డేట్స్ మండల స్థాయి అధికారులు అప్‌డేట్ చేసుకోవాలని, ఐసిడిఎస్ డిపార్ట్‌మెం ట్‌కు చెందినటువంటి సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సేవా కేంద్రాలు నిర్వహిస్తున్నటువంటి కార్యద ర్శులు, విఎల్ఇలు ఒక కో ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసిన డేగ్స్ గూగుల్ షీట్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. గూగుట్ షీట్, సిఎస్‌సి డిపా ర్ట్‌మెంట్‌కు చెందినటువంటి కాంటాక్ట్ నెంబర్లు కూడా అప్‌డేట్ ఇవ్వడం జరిగిందని, డేట్స్ అప్‌డేట్ అయిన తరువాత మంగళవారం నుండి ఆధార్ క్యాంపులు మొదలు పెట్టాలన్నారు. ప్రతి పిల్లవాడికి రిమార్క్స్ ఖచ్చితంగా మెన్షన్ చేయాలని మీకు ఏవైనా సమస్యలు వుంటే ఆధార్ జిల్లా కో ఆర్డినేటర్ నారపరెడ్డికి తెలపాలని ఆయన పేర్కొన్నారు.

డాక్టర్ అక్బర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

. వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 19 ప్రభాతవార్త

డాక్టర్ అక్బర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో, శ్రీరామ కృష్ణ సేవా సమితి సారథ్యంలో ఆదివారం గంగానగర్‌లోని ఎన్‌టిఆర్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కంటి శుక్లాలు వున్న వారికి దశల వారిగా డాక్టర్ అక్బర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచితంగా డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ కింద ఆపరేషన్లను నిర్వహిస్తామని డాక్టర్ అక్బర్‌సాహెబ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అక్బర్‌సాహెబ్ చైర్మన్ డాక్టర్ అక్బర్ ఐ హాస్పిటల్ అనంతపురం, హైదరాబాద్ డాక్టర్ మిథునరెడ్డి గ్లకోమా స్పెషలిస్టు డాక్టర్ అక్బర్ ఐ ఆసుపత్రి, శ్రీరామకృష్ణ సేవా సమితి ప్రెసిడెంట్ డాక్టర్ కృష్ణశశి, సెక్రటరీ వి.ప్రవీణ్‌కుమార్, ట్రెజరర్ జైపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీధర్‌మూర్తి, ముఖ్యఅతిథిగా ప్రభుత్వా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు పాల్గొని ఇలాంటి సేవా కార్యక్రమాలు గతంలో అనేక మార్లు డాక్టర్ అక్బర్ నిర్వహించారన్నారు. గత 50 సంవత్సరాలుగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మందికి కనుచూపు ఇచ్చిన అదృష్టం దక్కిందని డాక్టర్ అక్బర్‌సాహెబ్ పేర్కొన్నారు. వైద్య శిబిరాల్లో నిరుపేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారికి కంటి చూపుతో పాటు ఉచితంగా అద్దాలు కూడా ఇచ్చామన్నారు. 80 ఏళ్ల వయసులో కూడా ఆయన ఎంతో ఉత్సాహంగా నిరుపేదలకు తనవంతు సహాయంగా ఉచిత కంటి శస్త్ర చికి త్స శిబిరాలు నిర్వహిస్తున్నారని ఇది ఎంతో గర్వించతగ్గ విషయమని ప్రముఖులు కొనియాడారు. అలాగే శ్రీరామ కృష్ణ సేవా సమితి సభ్యులను కూడా వారు ప్రశంసించారు.

ప్రపంచానికే దిక్సూచిలా యోగి వేమన పద్యాలు

- యోగి వేమన జయంతి వేడుకల్లో రెడ్డి సంఘం నేతలు

యోగి వేమన విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న రెడ్డి సంఘం నేతలు

యోగి వేమన జయంతి వేడుకల్లో అనంత చంద్రారెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 19 ప్రభాతవార్త

ప్రపంచానికి దిక్సూచిలా యోగి వేమన శతకాలు నిలిచాయని రెడ్డి సంఘం నేతలు కొనియాడారు. విశ్వకవి యోగి వేమన జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నున్న యోగి వేమన కాంస్య విగ్రహానికి రెడ్డి సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యోగి వేమన చారిత్రాత్మకతను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు అనంత చంద్రారెడ్డి, ఆత్మరామిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, రెడ్డి సంఘం నేతలు పాటిల్ రామకృష్ణరెడ్డి, హనుమంతరెడ్డి, కోనరాజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, ఆశ్రయ కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ

- ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు

ఎన్నికైన వారిని సన్మానించిన దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జనవరి 19 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని కృష్ణ కళామందిరంలో ఆదివారం జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్ వారు కల్చరల్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా గౌని సంజీవరెడ్డి, సెక్రటరీగా పుట్లూరు హరిప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్‌గా కె.శ్రీనివాసమూర్తి, వైస్‌ప్రెసిడెంట్లుగా టి.హరిప్రసాద్, ఎన్.చంద్రరేఖ, పి.మూర్తిప్రసాద్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా పి.నారాయణస్వామి, ఎస్.షాహిద్‌అక్రమ్, డి.భరత్ ఎన్నికల్లో పోటీ చేయగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.

ఏకగ్రీవంగా ఎన్నికైన రెవె న్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, వైస్‌ప్రెసిడెంట్లు, జాయింట్ సెక్రటరీలను డిఆర్ఒ ఏ.మలోల, ఆర్డీఒ కేశవనాయుడు, తదితరులు అభినందించారు. జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు.

ముగిసిన శ్రీ శారదా పీఠం స్వామీజీ పర్యటన

హోమాల్లో పాల్గొన్న స్వామి

హోమాల్లో పాల్గొన్న స్వామి

హిందూపురం, జనవరి 19 ప్రభాతవార్త

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీ శృంగేరి శారదా పీఠం ఉత్తరా ధికారి శ్రీ విధుశేఖర భారతీ తీర్థ స్వామి హిందూపురం పర్యటన ఆదివారం ముగిసింది. తొలుత శనివారం రాత్రి హిం దూపురం మండలం సంతేబి దనూరు శివాలయం చేరుకొని ప్రత్యేక పూజలు తర్వాత హిందూపురం పట్టణంలోని శ్రీ గాయత్రి మాత దేవాలయంలో రాత్రి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక బోధనలు చేశారు. ఆదివారం ఉదయం స్థానిక పులమతి రోడ్డులోని శ్రీ రాజరాజేశ్వరి దేవాల యం కలశ స్థాపన, ఆలయ జీర్ణోదరణ మొదలగు కార్యక్రమాల్లో స్వామి ముఖ్యఅతిథిగా హాజరై హోమాలు, పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కిషోర్ స్వామి పర్యవేక్షణలో జరిగాయి. టిడిపి పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, దుర్గా నవీన్, మురళి దేశాయ్, తది తరులు పూజల్లో పాల్గొన్నారు. పలువురు భక్తుల ఆహ్వానం మేరకు వారి ఇళ్లకు వెళ్లి పూజలు స్వీకరించారు. బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్, రంగారావు, సువర్ణభారతి అనిల్ కుమార్ మొదలగు బ్రాహ్మణ పెద్దలతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.

ప్రతి కవిత్వ విమర్శ ఒక ఆత్మకథ - గుంటూరు లక్ష్మినరసయ్య

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 19, ప్రభాత వార్త బ్యూరో

"స్పందన" అనంత కవుల వేదిక, హైదరాబాదుకు చెందిన కవి సంగమం సంయుక్త నిర్వహణలో కొత్త ఊరు బాలుర జూనియర్ కళాశాలలో జరిగిన తూముచర్ల రాజారామ్ రచన "పూల మీద వాలిన తేనెటీగ" కవిత్వ విమర్శ వ్యాసాల పుస్తకావిష్కరణ సభలో కీలక ఉపన్యాసం చేసిన ప్రసిద్ధ విమర్శకులు గుంటూరు లక్ష్మినరసయ్య ప్రతి కవిత్వ విమర్శ ఒక ఆత్మకథ అని చెబుతూ ఆస్కార్ వైల్డ్ మాటలని గుర్తు చేశారు. సృజనాత్మకత నుంచి సాంకేతికత వైపు నడుస్తున్న కాలంలో పూర్వ విమర్శకులను గౌరవిస్తూ కవిత్వ విమర్శ రాస్తున్న రాజారామ్ మరిన్ని విమర్శనా గ్రంథాలు రాయాలని "పూల మీద వాలిన తేనెటీగ" పుస్తకాన్ని ఆవిష్కరించిన కవి సంగమం సారథి కవి యాకూబ్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. శనివారం జరిగిన సభకు అధ్యక్షత వహించిన ఖిస్పందన" అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర శాస్త్రి మాట్లాడుతూ విషయం విస్మరించని, వినయాన్ని దాటని సున్నిత విమర్శకుడు రాజారామ్ అని తెలియజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. శాంతి నారాయణ ప్రసంగిస్తూ కొత్త కవులకు ,విమర్శకులకు మార్గ నిర్దేశం చేస్తూ చదవాలనే ఆసక్తిని కలిగించే విధంగా రాజారామ్ విమర్శ వ్యాసాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు కవిత్వ నిర్మాణం, సౌందర్యం, మానసిక సంఘర్షణలను విశ్లేషిస్తూ సౌందర్యాత్మక విమర్శగా రాజారామ్ గారి వ్యాసాలు ఉన్నప్పటికీ కవిత్వ వాస్తవికతను ప్రతి బింబిస్తున్నాయని పుస్తకా న్ని సమీక్ష చేసిన విశిష్ట పరిశోధకుడు డా.అంకె శ్రీనివాస్ తెలియజేశారు. కళాశాల పూర్వపు ప్రిన్సి పాల్ అయిన రాజారామ్ కవిత్వం, విమర్శ రంగాలలో తనదైన ముద్రతో ముందు కు సాగడం తమకు ఎంతో సంతోషం కలిగిస్తుందని గౌరవ అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు. కవుల కవిత్వాన్ని చదువు తున్నప్పుడు తనలో కలి గిన భావాలే తన విమర్శ వ్యాసాలని, అవి యువ కవులకు, విమర్శకులకు కొత్త చూపును కలిగిస్తే తన కృషి ఫలిం చినట్లే నని పుస్తక రచయిత తూ ముచర్ల రాజారామ్ తన స్పందనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి, నాగేంద్ర, ఈరన్న, యాములపల్లి నర్సిరెడ్డి, తరిమెల అమరనాథరెడ్డి, చెట్ల ఈరన్న, జెట్టి జైరామ్, సతీష్ చంద్ర , అక్బర్,ప్రగతి తదితర సాహితీవేత్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఆదర్శం నందినేని దేవప్రసాద్

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘన నివాళి

నందినేని దేవప్రసాద్‌కు నివాళులర్పిస్తున్న మీడియా ప్రతినిధులు

అనంతపురము, జనవరి 19 (ప్రభాత వార్త బ్యూరో)

జర్నలిజం రంగంలో తనదైన సేవలు అందించిన ప్రెస్ క్లబ్ పెద్దాయన, మొదటి తరం సీనియర్ జర్నలిస్టు నందినేని దేవప్రసాద్ నేటి, భవిష్యత్ తరాల జర్నలిస్టులకు ఆదర్శప్రాయులని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలోని జిల్లా ప్రెస్ క్లబ్ నందు సంతాప సభ ఘనంగా జరిగింది. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నందినేని దేవప్రసాద్ ఉన్న వ్యక్తిగత వృత్తి గత అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. కొందరు ఆయనతో ఉన్న ఆత్మీయ సంబంధాన్ని గుర్తుచేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రెస్‌క్లబ్ కు పెద్ద దిక్కుగా ఆయన ఎంతో హుందాగా, అజాతశత్రువుగా అందరికీ మిత్రుడుగా సేవలందించారని, జర్నలిస్టుగా అన్ని రంగాల వారికి సుపరిచితుడైన ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. కార్యక్రమంలో పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ దేవ ప్రసాద్ లేని లోటు ఎవరు తీర్చలేనిది.. ఆయన అజాతశత్రువుగా, తేజ ప్రసాద్‌గా, జెమినీ ప్రసాద్‌గా పేరు తెచ్చుకున్నారు. వార్త బ్యూరో ఇంచార్జ్ రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుగా ఎలక్ట్రానిక్ మీడియాలో తనదైన ముద్ర వేసుకుని తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారన్నారు. తీవ్ర అనారోగ్యానికి గురైన ఆయనకు ప్రెస్ క్లబ్ మిత్రులు అండదండగా ఉండి అందించిన సేవలు మరువలేని అన్నారు. ప్రతి ఒక్కరూ వృత్తి ధర్మం నెరవేరుస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుష్ మాట్లాడుతూ నందినేని ప్రసాద్ ప్రతి ఒక్కరితో సన్నిహితంగా ఉంటూ, సౌందర్య పేరు తెచ్చుకొని, అందరి మన్ననలు పొంది తన జీవితాన్ని సార్థకం చేసుకు న్నాం న్నారు. సీనియర్ జర్నలిస్టులు మార్కండేయులు, ప్రభాకర్ నాయుడు, ప్రజాభూమి ఎడిటర్, ఏపీయూడబ్ల్యూజే మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ.కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయరాం, చౌడప్ప, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జగదీష్, సబ్ ఎడిటర్ రామాంజనేయులు, పూలశెట్టి చలపతి, సాక్షి, జీ తెలుగు టీవీ రిపోర్టర్లు శివారెడ్డి, సాయి ప్రసాద్, ఆంధ్రప్రభ ఎడిషన్ ఇంచార్జ్ లోకరాజు, సీనియర్ జంబుల రమేష్ రెడ్డి, ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ప్రెసిడెంట్ డేనియల్, ఫోటో జర్నలిస్ట్ కృష్ణ, జర్నలిస్టులు నాగేంద్ర రెడ్డి, బీవీ రెడ్డి, ఆనంద వర్ధన్, భుజంగరావు, రామచంద్ర,మల్లేష్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన మాజీ రిపోర్టర్ (కళ్యాణదుర్గం) పురుషోత్తం మృతికి సభ నివాళులర్పించింది.

నేటి నుండి పశు ఆరోగ్య శిబిరాలు.డా,,ఏ.వి రత్నకుమార్

డాక్టర్ ఏవి రత్నకుమార్ ఫైల్‌ఫోటో

బుక్కరాయసముద్రం, జనవరి 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం,నార్పల మండలాల్లో 20తేది నుండి 31వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఏ.వి రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యదికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ వివిధ గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడును.ఈ శిబిరాల్లో అన్ని పశువులకు, దూడలకు, గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు త్రాపించడం వలన పశువుల పొట్టలోని ఎలిక పాములు జలగలు నశించి పశువులకు వ్యాధి నిరోధకశక్తి పెరిగి అన్ని పశువులు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జబ్బుచేసిన పశువులకు చికిత్స చేయబడును.బుక్కరాయసముద్రం,నార్పల మండలాల్లో ఈ క్రింద తెలిపిన తేదీల ప్రకారం మా సిబ్బంది గ్రామాల్లో పర్యటించి శిబిరాలు నిర్వ హిస్తారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటీసీ,ఇతర ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొని వైద్యశిబిరాలను జయప్రదం చేయాలని తెలి పారు. బుక్కరాయ సముద్రం మండలంలో 20తేది పి.చెదుళ్ళ, దయ్యాల కుంటపల్లి ,21 కె.చెదుళ్ళ,ఏడావుల పర్తి,22 పొడరాళ్ళ, దండువారిపల్లి,23 ఆర్. కొత్తూరు,వెంకటాపురం,24 బి.కొత్తపల్లి, కెకెఅగ్రహారం,25 భద్రంపల్లి,సం జీపురం,26 కొర్రపాడు, బుక్కరా యసముద్రం,27 రెడ్డిపల్లి, నీలారెడ్డిపల్లి,28 రోటరీపురం,బొమ్మలాటపల్లి,29 అమ్మవారి పేట,చెన్నంపల్లి,30 గోవిందపల్లి, సిద్దరాం పురం ,31 జంతులూరు, పసులూరు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వ హించబడును. నార్పల మండలంలో 20 చామలూరు, బొందల వాడ,21 నిలు వురాయి, సిద్ద రాచెర్ల,22 నడిమిదొడ్డి, దుర్గం,23 గడ్డం నాగేపల్లి, బండ్లపల్లి,24 కేశేపల్లి,నల్లపరెడ్డి పల్లి,25 నాయన పల్లి, హెచ్చ్ సోదనపల్లి,26 సుల్లా న్‌పేట, బి.పప్పూరు, 27 పులసనూతల, మంగ పట్నం,28 దుగుమర్రి, గుండేపల్లి,29 గూ గూడు, గొల్లపల్లి, 30రంగా పురం, గంగనపల్లి ,31 నార్పల, తుంపెర గ్రామాల్లో నిర్వహించబడును ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలన్నారు.

21న దేవ ప్రసాద్ సంస్మరణ సభ

అనంతపురం , జనవరి 19, (ప్రభాతవార్త బ్యూరో)

సీనియర్ పాత్రికేయులు దివంగత నందినేని దేవప్రసాద్ సంస్మరణ సభను ఈ నెల 21న ఉదయం 10.30 గంటలకు అనంతపురం ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నారు. జర్నలిస్ట్ యూనియన్లకు అతీతంగా అన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు అందరూ హాజరయ్యే ఈ సభను పాత్రికేయ కుటుంబం నిర్వహించనుంది. ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే